అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- రామశింగవరంలో గడపగడపకు మన ప్రభుత్వం


రామశింగవరంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అబ్బయ్యచౌదరి

పెదవేగి : అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు అని, సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో ముఖ్యమంత్రి జగన్ నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం రామశింగవరంలో నాలుగో రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం కాపుల బజార్‌లో సాయిబాబా గుడి వద్ద ఎమ్మెల్యే పూజలు నిర్వహించి కార్యక్రమం ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఎంపీపీ తాతా రమ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావుతో కలిసి పెదవేగి మండలం రామశింగవరం సచివాలయ పరిధిలోని ప్రతి గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి గడచిన నాలుగేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అబ్బయ్య చౌదరి గ్రామంలో ఉన్న ఇతర సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుంటూ వాటిని అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, సచివాలయ మండల కన్వీనర్ కేశన సతీష్, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, సీతాల రమేష్, వైఎస్సార్ సీపీ నాయకులు కామిరెడ్డి నాని, రాచపల్లి గంగాధర రావు, పసుమర్తి మహేంద్ర, సీతాల దాసు, అద్దేపల్లి రాంబాబు, రాచపల్లి రాంబాబు, చింతపల్లి నాగరాజు, వెన్నవెల్లి రవి, గోపిశెట్టి శ్రీను, గోపిశెట్టి రాజు, రాట్నాలమ్మ దేవస్థాన చైర్మన్ చల్లగొళ్ళ వెంకటేశ్వరరావు, కామిరెడ్డి నాని, గోపిశెట్టి రాధమ్మ, జిల్లా నాగరాజు, బైపా ఆదాం, కంటిపూడి ధర్మరాజులు, యలమర్తి జయరాజు, జిల్లా వెంకటేష్, జమ్మిశెట్టి ఆంజనేయులు, సిదర్ల వరబాబు, చిలుకూరి సుబ్బారావు, షేక్ మాబు, కట్టా ఏసుబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు సభ్యులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కంటి వెలుగు పరీక్షల పరిశీలన

పెదపాడు: మూడో విడత డాక్టరు వైఎస్సార్ కంటి వెలుగు పరీక్షలు ప్రతి ఒక్కరికీ నిర్వహించాలని ఏలూరు డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టరు ఆశా తెలిపారు. పెదపాడు మండలంలోని కొక్కిరపాడు గ్రామ శివారు దాసరి గూడెంలో వైఎస్సార్ కంటివెలు పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారికి పలు సూచనలు సలహాలు అందించారు. కంటి వెలుగు పరీక్షల రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ సేవలు సక్రమంగా అందించేలా ఏఎస్‌ఎంలు, పీహెచ్‌సీ సిబ్బంది చర్యలు చేపట్టాలని వారి ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న ఆహార పదార్థాలను రుచి చూసారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అసిస్టెంట్ దివ్య, ఎంపీహెచ్‌ఈఓలు బసవరాజు, హెల్త్ సూపర్‌వైజర్‌లు కృష్ణారావు, పీ రవీంద్రబాబు, హెల్త్ అసిస్టెంట్ జీ వడ్డికాసులు, ఏఎస్‌ఎంలు, ఎమ్‌ఎల్‌హెచ్‌పీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మేధినరావుపాలెంలో నా భూమి.. నా దేశం


మేధినరావుపాలెంలో నా భూమి.. నా దేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్

దెందులూరు: మేధినరావుపాలెంలో నా భూమి.. నా దేశం స్తూపాన్ని సర్పంచ్ ఎం.దుర్గాకుమారిరాజు శనివారం ప్రారంభోత్సవం చేశారు. వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు మేడికొండ వెంకటేశ్వరరావు, మేడకొండ రాజా, గ్రామ కార్యదర్శి సుమలత, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ వాసే రమేష్, వార్డు మెంబర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

క్లుప్తంగా

ఇంటింటికీ వెళ్లి ఓటర్ల సర్వే

దెందులూరు: దెందులూరులో 89 పోలింగ్ బూత్‌లో శనివారం బీఎల్వో శ్రావణి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొంగర రత్నకుమార్ అబ్బాస్ సర్వే నిర్వహించారు. ఫారం-6 దరఖాస్తులు 20 ఫారం-7 దరఖాస్తులు 50, ఫారం-8 దరఖాస్తులను తీసుకున్నట్లు బీఎల్వో శ్రావణి అన్నారు. 460 ఇళ్లకు 366 ఇళ్ల సర్వే పూర్తి చేశామన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్బాస్ మాట్లాడుతూ ఎన్నికల సిబ్బంది సర్వే నిమిత్తం ఇళ్లకు వచ్చినప్పుడు గృహయజమానులు సమాచారం, మార్పులు, చేర్పులకు సహకరించాలని కోరారు.

పొదుపుతోనే అభివృద్ధి


మేధినరావుపాలెంలో డ్వాక్రా సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్

దెందులూరు: ప్రతి మహిళ పొదుపుతోనే భద్రత, అభివృద్ధి, సమాజంలో గౌరవం లభిస్తుందని మేధినరావుపాలెం సర్పంచ్ ఎం.దుర్గాకుమారి రాజు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సున్నా వడ్డీ నిధులు విడుదల సందర్భంగా డ్వాక్రా సంఘాల విస్తృత సమావేశం గ్రామ సచివాలయంలో నిర్వహించారు. తొలుత గ్రూపుల వారీగా పొదుపు, చేస్తున్న వ్యాపారాలు తిరిగి బ్యాంకులకు చెల్లిస్తున్న రుణాలు, రికార్డుల్లో తీర్మానాలపై అన్ని డ్వాక్రా సంఘాలతో సర్పంచ్ సమీక్షించారు. రుణాల మంజూరు, బ్యాంకుల సహకారంపై అడిగి తెలుసుకున్నారు. మహిళాభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, డ్వాక్రా సంఘాల తరుపు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి సుమలత, డ్వాక్రా సీఏలు ఉన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత


భీమడోలులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి పి.రాజారావు, న్యాయవాదులు

భీమడోలు: రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని, లౌకిక తత్వాన్ని కాపాడుకోవాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.రాజారావు అన్నారు. ఆల్ ఇండియా న్యాయవాదుల యూనియన్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహిస్తున్న రాష్ట్ర మహా సభల గోడ పత్రికలను శనివారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.రాజారావు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగేతర పాలన సాగుతోందన్నారు. మహాసభల్లో రాజ్యాంగ రక్షణ కోసం పలు తీర్మానాలు చేస్తామన్నారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జీవీ ప్రసాద్‌బాబు, పంట్ల శ్రీనివాసరావు, అల్లాడ గంగాధర్, పి.బాలాజీ, తలారి వికాస్ తదితరులు పాల్గొన్నారు.

పోలసానిపల్లిలో వార్డు అభ్యర్థి విస్తృత ప్రచారం

భీమడోలు: పోలసానిపల్లిలో వైఎస్సార్ సీపీ బలపర్చిన 12వ వార్డు అభ్యర్థి బొద్దాని ప్రసాద్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం రాత్రి నుంచి అభ్యర్థి, వైసీపీ శ్రేణులు ఎన్నికల ప్రచార ఘట్టాన్ని ప్రారంభించారు. గ్రామంలోని సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా ఆధ్వర్యంలో అభ్యర్థి బొద్దాని ప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీసీ కాలనీలోని ప్రచారం చేసారు. వైసీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో పెద్ద ఎత్తున మహిళలు, గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంబటి దేవీనాగేంద్ర ప్రసాద్, వార్డు సభ్యులు, ఇన్‌చార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): యువత తమ బంగారు భవిష్యత్‌ను తామే తీర్చిదిద్దుకోవాలని, ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోవాలని సెట్‌వెల్ సీఈఓ ఎండీహెచ్ మెహర్రాజ్ పిలుపునిచ్చారు. యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ యువజన దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది సుస్థిర ప్రపంచం కోసం యువతకు హరిత నైపుణ్యం అంశంపై అంతర్జాతీయ యువజన దినోత్సవం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గ్లోబల్ వార్మింగ్, ప్లాస్టిక్ వినియోగం నిరోధించడంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత యువతపై ఉందని అన్నారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు రాఘవాపురానికి చెందిన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ సహకారంతో జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. వయోజన విద్య ఏపీఓ విజయకుమార్, సెట్‌వెల్ ఏఓ కేజే కెనడీ, పర్యాటక శాఖ మేనేజర్ ఎస్ పట్టాభిరామన్న, ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ


గుండుగొలనులో దివ్యాంగులకు నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ చేస్తున్న దాతలు

భీమడోలు: దివ్యాంగులను ఆదుకోవడం సమాజానికి సేవలందించడమేనని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగునేని వరప్రసాద్ అన్నారు. గుండుగొలనులో విఘ్నేశ్వర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం గ్రామానికి చెందిన కొనకళ్ల మోహనరావు, అనంత్ వితరణతో 60 మంది దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు, పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగునేని వర ప్రసాద్, భీమడోలు ఎస్సై చావా సురేష్‌కుమార్, విజయవాడకు చెందిన ప్రముఖ గుండె, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్ సురేష్, తెర్లి భానురేఖ పాల్గొని ప్రసంగించారు. వైద్యులు తెర్లి సురేష్, తెర్లి భానురేఖ మాట్లాడుతూ తమ వంతు సేవా సమితికి అండదండగా ఉంటామని, ప్రతి నెల గ్రామంలోని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సేవా సమితి నిర్వాహకులు, పెద్దలు పాల్గొన్నారు.

ప్రతి ఓటరు వివరాలూ ఆన్‌లైన్‌లో పొందుపర్చాలి


పెదపాడులో బీఎల్వోలతో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టరు సత్యనారాయణ

పెదపాడు: కలెక్టరు ఆదేశాల మేరకు బీఎల్వోలు ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి వారి వివరాలను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చాలని డిప్యూటీ కలెక్టరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సత్యనారాయణ తెలిపారు. పెదపాడు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బీఎల్వోలు, సూపర్‌వైజర్లు, ఏఈఆర్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఈఆర్‌ఓ సత్యనారాయణ మాట్లాడుతూ పెదపాడు మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో బీఎల్వోలు ఇంటింటికీ తప్పనిసరిగా వెళ్లి వారి వివరాలు నమోదు చేయాలని సూచించారు. చనిపోయిన ఓటర్లను తొలగించాలన్నారు. గ్రామంలో లేని వారి ఓట్లు తొలగించాలన్నారు. వికలాంగుల ఓట్లు ప్రత్యేకంగా నమోదు చేయాలన్నారు. 80 ఏళ్లు దాటిన ఓటర్ల వివరాలు ప్రత్యేకంగా నమోదు చేయాలని సూచించారు. బీఎల్‌ఓలు పారదర్శకంగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, డిప్యూటీ తహసీల్దార్ యన్‌వీడీవీ ప్రసాద్‌బాబు బెవర కోటేశ్వరరావు, పుట్టా అజయ్, దామరాజు రవికుమార్, నటరాజన్‌దాసు బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం సహాయనిధి


నాగేంద్రకు రూ.3 లక్షల చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం కొండలరావుపాలెంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కొంత కాలంగా తలసేమియా సమస్యతో బాధపడుతూ, ఆసుపత్రులకు తిరుగుతూ వైద్య ఖర్చుల కోసం సతమతమవుతున్న పొన్నూరి నాగేంద్ర సమస్యను స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు విన్నవించారు. సమస్య తీవ్రతను గమనించిన ఎమ్మెల్యే బాధితుడికి వైద్య ఖర్చుల నిమిత్తం పెదవేగి మండలం రాయన్నపాలెంకు చెందిన పొన్నూరు నాగేంద్రకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.3 లక్షల చెక్కును మంజూరు చేయించారు. బాధితుడికి శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో పర్వతనేని నారాయణేశ్వర్, పులపాక గాంధీ, పర్వతనేని జగన్, మాట్టా వరప్రసాద్, మంచినేని బుల్లియ్య, పొన్నూరి సత్యనారాయణ, చల్లారి సత్యనారాయణ, పొన్నూరి శోభన్‌బాబు, పామర్తి వీర్రాజు, పులపాక రాటాలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాల అందజేత

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు


చేబ్రోలులో ప్రజలను కలిసి పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

ఉంగుటూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పారదర్శకంగా పథకాలను అర్హులకు అందిస్తోందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఉంగుటూరు మండలంలోని చేబ్రోలులో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామ ప్రజాప్రతినిధులు వెంటరాగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆయా కుటుంబాలకు పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబుకు మహిళలు హారతులు పట్టారు. ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రానున్న ఎన్నికలలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. లక్షలాది రూపాయల నిధులతో చేబ్రోలులో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామని వివరించారు. ఆయన వెంట వైసీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, వైసీపీ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, ఎంపీపీ గంటాశ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, నాయకులు సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎస్ఏఎస్ డిగ్రీ కళాశాలలో గోల్డెన్ జూబ్లీ వేడుకలు


కళాశాలలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వాసుబాబు, ప్రజాప్రతినిధులు


గోల్డెన్ జూబ్లీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉన్నత విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్, ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: నారాయణపురం ఎస్ఏఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు, అరవిందుని 150వ జయంత్యుత్సవం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే వాసుబాబు, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ పోలాభాస్కర్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కళాశాలలోని మూర్తిరాజు విగ్రహానికి కమిషనర్ భాస్కర్, ఎమ్మెల్యే వాసుబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ముందుగా ఎమ్మెల్యే వాసుబాబు, ప్రజాప్రతినిధులు నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. వారికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ మూర్తిరాజు ఆరోజుల్లోనే గ్రామీణ ప్రాంతంలో విద్యాసంస్థలు సొంత డబ్బుతో స్థాపించి విద్యావ్యాప్తికి చేశారని కొనియాడారు. మారుమూల గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలను ఆయన స్థాపించడం గొప్ప ఆలోచన అని అన్నారు. కళాశాలలో విద్యార్థులను చేర్పించేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కమిషనర్ పోలా భాస్కర్ సూచించారు. విద్యాభివృద్ధికి సహకారం అందిస్తున్న దాతలను ఆయన అభినందించారు. ఈ సభకు ప్రిన్సిపాల్ టీకే విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. కళాశాల పైలాన్‌ను ఎమ్మెల్యే వాసుబాబుతో కలిసి కమిషనర్ పోలాభాస్కర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీడీ కృష్ణ, ఎంపీపీ గంటాశ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, సర్పంచులు దిడ్ల అలకానంద, రాందే లక్ష్మీ సునీత, ఎంపీటీసీ బందారు నాగరాజు, ఉప సర్పంచి అడపా శ్రీను, సీపీడీసీ కార్యదర్శి సీతారాములు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఈపూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సాగిరాజు జానకి రామరాజు, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, బొమ్మిడి అప్పారావు, ఉప సర్పంచి అడపా శ్రీను, వైసీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాలగోపి పాల్గొన్నారు. కళాశాల అధ్యాపకులు పోలాభాస్కర్‌ను, ఎమ్మెల్యే వాసుబాబును శాలువాలతో ఘనంగా సత్కరించారు.

తొలగిన సాగునీటి ఇక్కట్లు


సత్యనారాయణపురం వద్ద 11 తూముల ద్వారా సరఫరా అవుతున్న సాగునీరు


గుండేరు వాగులో ప్రవహిస్తున్న గోదావరి నీరు

దెందులూరు: వ్యవసాయానికి అవసరమైన సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తొలగిపోయాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బ్రిటిష్ కాలంలో నిర్మించిన గుండేరు వాగు వద్ద ఏర్పాటు చేసిన అడ్డుకట్ట (క్రాస్ బండ్)తూముల ద్వారా రోజుకు 200 క్యూసెక్కుల సాగునీరు పోతునూరు, కొవ్వలి, దోసపాడు, ఉండ్రాజవరం, పాలగూడెం, జాలిపూడి, చాటపర్రు గ్రామాల్లో దాదాపు 12 వేల ఎకరాల ఆయకట్టుకు అందుతోంది. దాదాపు శతాబ్ద కాలం కాటన్ దొర గోదావరి ప్రాంత వాసులకు కరువు కాటకాలను దూరం చేయాలని విస్తృతంగా ఏర్పాటు చేసిన నీటి పారుదల వ్యవస్థ పరిధిలోని 11 తూముల కాలువ కాలక్రమంలో కనుమరుగైంది. దీన్ని గుర్తించిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, తహసీల్దార్, నీటిపారుదల శాఖాధికారులతో మాట్లాడి పాత రికార్డులను బయటకు తీయించి ఈ కాలువను ఆధునీకరించి సాగుకు అవసరమైన నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు. దెందులూరు, పెదపాడు, ఏలూరు రూరల్, పెదవేగి, జెడ్పీటీసీ సభ్యులు నిట్టా లీలానవకాంతం గంగరాజు, పీ. విజయ్‌బాబు, గంటా పద్మశ్రీ ప్రసాద్, మండలి సరస్వతి కొండలరావు, ఎంపీపీలు బొమ్మనబోయిన సుమలత, తాతా రమ్య, బత్తుల రత్నకుమారి, పెన్మెత్స శ్రీనివాసరాజుతో పాటు నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలతో పాటు రైతులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరరావు, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎప్పుడూ నీటి ఎద్దడికి గురై సరైన నీరు అందక సగం పంట ఎండిపోయేదని, తమ కష్టమంతా వృథా అయ్యేదని వారన్నారు.నేడు సాగునీరు సక్రమంగా అందడంతో ఇబ్బందులు తొలగిపోయాయని రైతులు అన్నారు.

35 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత


రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసిన అధికారులు

పెదవేగి : వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని సీజ్ చేసినట్లు సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ఎ.ప్రమోద్‌కుమార్ చెప్పారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కూచింపూడి నుంచి ఘంటావారిగూడెంకు వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారన్న సమాచారంతో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా కొప్పులవారిగూడెం సమీపంలో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకుని బియ్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. కూచింపూడి గ్రామానికి చెందిన ఆడబాల కిషోర్ అనే వ్యక్తి చుట్టుపక్కల గ్రామాల్లో రేషన్ బియ్యం సేకరించి గంటావారిగూడెంకు చెందిన ఉన్నమట్ల వెంకటరమణ వ్యాన్‌లో తరలిస్తుంటారన్నారు. శనివారం తెల్లవారుజామున ఇలా బియ్యాన్ని కూచింపూడి నుంచి తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నామన్నారు. ఆడబాల కిషోర్‌తో పాటు వ్యాన్ డ్రైవర్ వెంకటరమణ, బత్తిన రాఘవ, టాటిని బాలకృష్ణలపై కేసు నమోదు చేశారు. విజిలెన్స్ ఎస్సై సీహెచ్ రంజిత్‌కుమార్, సీఎస్ డీటీ ప్రమోద్‌కుమార్, సిబ్బంది దాడిలో పాల్గొన్నారు.

ఎస్ఆర్ రంగనాథన్ సేవలు శ్లాఘనీయం


భీమడోలులో ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టి.ఉమామహేశ్వరరావు

భీమడోలు: గ్రంథాలయ శాస్త్ర పితామహుడు, డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ సేవలు అభినందనీయమని డైమండ్స్ లయన్స్ క్లబ్ జిల్లా ప్రతినిధి తుమ్మల వెంకట ఉమామహేశ్వరరావు అన్నారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ 131వ జయంతిని పురస్కరించుకుని జాతీయ గ్రంథాలయ దినోత్సవం, జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మాలలు వేసి ఘన నివాళులర్పించారు. గ్రంథాలయ శాస్త్రాన్ని రూపొందించి, విజ్ఞానాన్ని దేశ ప్రజలకు అంకితం చేసిన ఎస్ఆర్ రంగనాథన్ సేవలు శ్లాఘనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.